# తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 6 : ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 24వ వార్డులో కలెక్టర్ మున్సిపల్ అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా తాగునీటి వనరుల వద్ద శుభ్రం చేయడం, క్లోరినేషన్, టెస్టింగ్ పనులను పర్యవేక్షించారు. పలు కాలనీల్లోని నీటి ట్యాంకులను పరిశీలించారు. పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా లీకేజీ ఫిర్యాదు వస్తే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని కోఆపరేటివ్‌ను సందర్శించి రుణమాఫీ ప్రక్రియను పరిశీలించారు. పెండింగ్ లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత మందికి రుణమాఫీ జరిగిందని, ఇంకా ఎంతమందికి జరగాల్సి ఉందంటూ బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు ఉన్నారు.

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలి**

ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రోహిత్ గోపిడితో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ స్థానిక ప్రజల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి అంకితం చేయబడిందని, ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవమన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని, 1994లో ఐక్య రాజ్యసమితి ప్రకటిం చిందన్నారు. ఆ రోజున ప్రపంచ వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి ఆదివాసీల హక్కుల గురించి అవగాహన కలిగిస్తారన్నారు. ఐటీడీఏ మన్ననూరు వారి ఆధ్వర్యంలో మన్ననూర్‌లోని ఐటీడీఏ కల్యాణ మండపంలో కార్యక్రమం, ఆదివాసీ ఉద్యోగులు, విశ్రాంత ఆదివాసీ ఉద్యోగులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఆదివాసీ ప్రజలతో ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలకు ఆదివాసి ప్రజలు హాజరయ్యేలా ఆదివాసీ సంఘాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివాసీ ప్రజల జీవన విధానంపై విద్యార్థులతో వ్యాసరచన, చిత్రలేఖన, ముగ్గుల పోటీలను నిర్వహించాలని డీటీడబ్ల్యూవోను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**వనమహోత్సవాన్ని విజయవంతం చేద్దాం**

వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని కలెక్టర్ సంతోష్ పిలుపునిచ్చారు. వనమహోత్సవ లక్ష్యసాధనకు కృషి చేయాలని, తమ శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వనమహోత్సవంపై అదనపు కలెక్టర్ సీ తారామారావు, డీఎఫ్‌వో రోహిత్ గోపిడితో సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో ముడిపడిన వనమహోత్సవ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాల సాధన కోసం పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. లక్ష్యాల సాధన కోసం అనువైన స్థలాలను గుర్తిస్తూ మొక్కలు నాటడంతోపాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలన్నారు. రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాల్లో, చెరువులు, కాల్వల కట్టలపైన పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా 9వ తేదీన పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


రాజాపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న మంత్రి జూపల్లి

కోడేరు, ఆగస్టు 6 : ప్రభుత్వం మంజూరు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకంలో లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. మంగళవారం మండలంలోని రాజాపూర్ గ్రామంలో కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన 50 చెక్కులను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం కోసం లబ్ధిదారులు నేరుగా అధికారుల వద్దకు వెళ్లాలని సూచించారు. ఈ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. అంతకుముందు ఎస్సీ కాలనీలో గణపతి మండపం షెడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి వసతి లేనందున త్వరలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మూత్రశాలలు ఆటవస్తువులు 6నుంచి 7వ తరగతి విద్యార్థులకు బెంచీలు సమకూరుస్తానన్నారు. అనంతరం జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంజీకేఎల్ఐ డీ8 కాలువ ద్వారా పొలాలకు సాగునీరు అందించాలని రైతులు మంత్రిని కోరారు. ప్రతి రైతు పొలానికి నీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, మాజీ జెడ్పీటీసీ బస్తీరాంనాయక్, తాసీల్దార్ విజయ్‌కుమార్, డీటీ మారం జయలక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జంబులయ్య, పాల్గొన్నారు.

**కొల్లాపూర్‌లో..**

కొల్లాపూర్, ఆగస్టు 6 : మహనీయులు సమాజానికి మార్గదర్శకులని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, తెలంగాణ యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## బధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడూరు/ఊర్కొండ, ఆగస్టు 6 : పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అదేవిధంగా ఊర్కొండపేట మండలం మాధారం గ్రామానికి చెందిన కుర్వ చిన్నబాలమ్మ అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు నిఖిల్‌రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్‌రెడ్డికి తెలుపగా దవాఖాన ఖర్చులకు ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి రూ.50వేలు ఎల్‌వోసీ మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేసినట్లు నిఖిల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రోహిణీగోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రేణుక, మల్లయ్య, గణేశ్, శ్రీను, ప్రకాశ్, గోపాల్, శ్రీశైలం పాల్గొన్నారు.

## గద్దర్‌కు ఘన నివాళి

గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట/వెల్దండ, ఆగస్టు 6: అణగారిన వర్గాలు, పేదల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప విప్లవగాయకుడు, ప్రజాయుద్ధనౌక గద్దర్ అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అమరవీరుల స్థూపం వద్ద స్థానికుడు జక్కగోపాల్ ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. నల్లమలతో గద్దర్‌కు అవినాభవ సంబంధాలు ఉన్నాయన్నారు. అచ్చంపేటలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు తనవంతు సహకారం ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకుముందు గద్దర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా వెల్దండలో ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతిని సింగిల్‌విండో మండల డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, పెద్దాపూర్‌లో కశిరెడ్డి యువసేన నాయకుడు కృష్ణ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు మోతిలాల్, శ్రీనుయాదవ్, నర్సింహ, నారాయణ, అశోక్, గజిని శ్రీను, మల్లయ్య, జనార్దన్ ఉన్నారు.కార్యక్రమంలో మున్సిపర్ చైర్మన్ శ్రీనివాసులు, గద్దర్ అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

మురుగు నీటిని పరిశీలిస్తున్న డిప్యూటీ తాసీల్దార్

అచ్చంపేటరూరల్, ఆగస్టు 6 : గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సింగారం ప్రత్యేకాధికారి, డిప్యూటీ తాసీల్దార్ కేశవులు అన్నారు. మండలంలోని సింగారం గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి మంజుల అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ఆయన హాజరై మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం పారిశుధ్య నిర్మూలనకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని, ప్రజలకు పారిశుధ్యం నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిర్వహించి హెచ్ఎం గోపాల్ నాయక్‌తో కలిసి మొక్కలను నాటి నీరుపోశారు. కార్యక్రమంలో లైన్‌మెన్ శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వీబీకే సరిత, గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు వెంకటమ్మ, ఆశ వర్కర్ ఇందిరమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 6 : ప్రతిఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం నాటే మొక్కలు భవిష్యత్తులో రాబోయే తరానికి ఊపిరి పోస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన, మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**అచ్చంపేటలో..**

అచ్చంపేటటౌన్, ఆగస్టు 6 : అచ్చంపేట పట్టణంలోని సాయినగర్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్ నిర్మలాబాలరాజు, వార్డు అధికారి మహమూద్, స్పెషల్ అధికారి రఘు, ఆర్పీ పుష్పలత, అంగన్‌వాడీ టీచర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**మొక్కలు జీవకోటికి ప్రాణాధారం..**

వెల్దండ, ఆగస్టు 6 : మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని, పర్యావరణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండలోని మోడల్ పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కుమార్, మోతిలాల్, పర్వతిరెడ్డి, వెంకటయ్యయాదవ్, గోపాల్‌నాయక్, రాజశేఖర్, ఎర్రశ్రీను, పుల్లయ్య, కౌన్సిలర్ శ్రీనివాసులు, అధికారులు ఉన్నారు.

**గ్రామాలను స్వచ్ఛదనం-పచ్చదనంగా మార్చాలి**

చారకొండ, ఆగస్టు 6 : మండలంలోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛదనం-పచ్చదనంగా మార్చాలని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. మంగళవారం మండలంలోని జూపల్లిలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా కార్యక్రమంలో పాల్గొని డీపీవో కృష్ణతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో శ్యాంసుదర్, తాసీల్దార్ ప్రమీల, ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, నాయకులు బాలరాజు, పరంజ్యోతి, అశోక్, శ్రీను, మల్లేశ్ పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లిలో..**

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 6 : మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు స్వచ్ఛదనం-పచ్చదనంగా ఉండేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలోని పెద్దకారుపాముల పెద్దకొత్తపల్లి చిన్నకారుపాముల గ్రామాల్లో అధికారులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కింద మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, ఎంపీవో వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య పాల్గొన్నారు.

వెల్దండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**లింగాలలో..**

లింగాల, ఆగస్టు 6 : మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు రోడ్లు ఊడ్చారు. ఆయా గ్రామాల్లో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఎం బాలస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు మంగమ్మ, సభ్యులు పెంటమ్మ, నాయకులు రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**బల్మూరులో..**

బల్మూరు, ఆగస్టు 6 : గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్ని ఎంపీడీవో రాఘవులు, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో నర్సింరెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బాలరాజు, వేణుగోపాల్, కుమారస్వామి, లక్ష్మణ్, మధు, నాయకులు శైలేశ్, గణేశ్, వెంకటయ్య, శ్రీను, అల్వాల్‌రెడ్డి, అన్వర్ ఉన్నారు.

**ఉప్పునుంతలలో..**

ఉప్పునుంతల/ఊర్కొండ, ఆగస్టు 6 : ఉప్పునుంతల, ఊర్కొండ మండలంలోని ఆ యా గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రా మాల అధికారులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఇళ్ల మధ్య ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునిత, నాయకులు నర్సింహారావు, అధికారులు పాల్గొన్నారు.

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, ఆగస్టు 6 : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఏడీఆర్ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాలెం గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. అటవీ విస్తీర్ణం కోసం అనువైన మొక్కలను నాటి సంరక్షించాలన్నారు.

కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో కతలప్ప, ప్రత్యేకాధికారి రమాదేవి, ఆదిశంకర్, రాజశేఖర్, అధికారులు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# జయశంకర్‌సార్ అడుగుజాడల్లో నడుద్దాం

నాగర్‌కర్నూల్ : కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, కలెక్టర్

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 6 : తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చుదామని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్, అదనపు ఎస్పీ రామేశ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు ఎస్పీలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1969 ఉద్యమంతోపాటు మలివిడత ఉద్యమంలోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను చైతన్యపరుస్తూ అహర్నిశలు శ్రమించారని వివరించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం భవనంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అదనపు ఎస్పీ రామేశ్వర్, పోలీస్ అధికారులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట, ఆగస్టు 6 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీజీబీసీఎల్ స్టాక్ పాయింట్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో స్టాక్ పాయింట్ ఇన్‌చార్జి డీఎం వాసీఫ్, సూపర్‌వైజర్లు మధు, విజయలక్ష్మి, వెంకన్న, స్వామి, ప్రిన్సిపాల్ అనసూయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

**అమ్రాబాద్‌లో..**

అమ్రాబాద్, ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలో, కళాశాలలో, పాఠశాలలో సంబంధిత అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు మోహన్‌లాల్, శంకర్‌నాయక్, తాసీల్దార్‌లు సరిత, రామకోటి, ఉప తాసీల్దార్‌లు రావుఫ్, కళాశాల ప్రిన్సిపాల్ మదన్‌మోహన్, ఎంఈవో బాలకిషన్, ఎంపీవో వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కల్వకుర్తిలో..**

కల్వకుర్తి రూరల్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చుదామని కల్వకుర్తి మండల ప్రత్యేకాధికారి శ్రీను అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాములు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

**లింగాలలో..**

లింగాల, ఆగస్టు 6 : స్థానిక మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రంలో ఎంపీడీవో ఆంజనేయులు, జీహెచ్ఎం బషీర్ అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, ఆగస్టు 6 : వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీవో లక్ష్మణ్, ఎస్ఏ రేవంత్‌రెడ్డి, ఈసీ దేవేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

## జయశంకర్‌సార్ జీవితం నేటి తరానికి ఆదర్శం

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్, ఆగస్టు 6 : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్‌సార్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ తన జీవితాన్ని తెలంగాణ సమాజం కోసం త్యాగం చేశారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ మేధసంపత్తితో తెలంగాణ స్వరాష్ట్రం మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో సాధ్యం అయిందన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- డీటీడీవో ఫిరంగి

లింగాల, ఆగస్టు 6 : ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీటీడీవో ఫిరంగి అన్నారు. మంగళవారం మండలంలోని అప్పాయిపల్లి, క్యాంపురాయవరం ఆశ్రమ పాఠశాలలు, స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, ఎస్టీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో మురుగు నీరు నిల్వ ఉండండంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల సవరణ కేంద్రం పరిశీలన

వెల్దండ, ఆగస్టు 6 : మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల సవరణ కేంద్రాన్ని జెడ్పీ సీఈవో శ్రీదేవసేన పరిశీలించారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గృహజ్యోతి, సబ్సిడీ సిలిండర్ తదితర ప్రజాపాలన దరఖాస్తుల సవరణపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నజీమ్ ఆలీ, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఎస్ఏ రేవంత్‌రెడ్డి, ఎంపీవో, లక్ష్మణ్ ఉన్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన

అచ్చంపేటరూరల్, ఆగస్టు 6 : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు పుల్జాల ఏఈవో అనూష తెలిపారు. మంగళవారం మండలం